AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH, TRUST, TREND
www.aksharatoday.in

ఈ నీళ్లు తాగేదెట్లా..!

2

3

బరిలో నిలిచిన అభ్యర్థులు వీరే..

అధికారులకు బీఫాంల అందజేత

అక్షరటుడే, ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ తరపున బీఫాంలను మున్సిపల్ అధికారులకు అందజేశారు. పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు సతీష్ కుమార్ పత్రాలను అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నర్సింలు, మాజీ కౌన్సిలర్ రాములు, సీనియర్ నాయకులు శ్రీనివాస్ నాయక్, మహమ్మద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ ఏర్పాట్ల పరిశీలన

అక్షరటుడే, ఇందూరు: సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా ఈనెల 6న నగర శివారులోని బైపాస్ రోడ్డులో నిర్వహించే సభ ఏర్పాట్లను మంగళవారం కలెక్టర్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. హెలీప్యాడ్, వేదిక తదితర ఏర్పాట్లను నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చేవారు వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని సూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వీరి వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రెయినీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్మావి, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఆర్డీవో సాయా గౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకే సీఎంకప్ పోటీలు

అక్షరటుడే, ఎల్లారెడ్డి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు సీఎంకప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో పార్థసింహారెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సీఎంకప్ నియోజకవర్గస్థాయి క్రీడలను మంగళవారం ఎల్లారెడ్డి జీవదాన్ పాఠశాలలో ప్రారంభించారు. క్రీడాజ్యోతిని ఆవిష్కరించి.. విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. నియోజకవర్గంలోని ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, లింగంపేట, గాంధారి, తాడ్వాయి, సదాశివనగర్, రామారెడ్డి, రాజంపేట మండలాల జట్లు పాల్గొన్నాయని వక్తలు అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడలు దోహదపడుతాయని వివరించారు. గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎంకప్ క్రీడా పోటీలు జరిగాయన్నారు. క్రీడలు యువతకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులతో స్నేహభావం పెంపొందుతుందని ఆర్డీవో పార్థసింహారెడ్డి వారన్నారు. నియోజకవర్గస్థాయిలో గెలుపొందిన జట్లు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించి విద్యార్థులు ఎల్లారెడ్డి మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ఫ్రెండ్లీగేమ్‌ను ప్రారంభించారు. ఇందులో డీఎస్పీ శ్రీనివాస్, ఆర్డీవో పార్థసింహారెడ్డి, సీఐ రాజిరెడ్డి, తహశీల్దార్ ప్రేమ్, ఎంఈవో రాజు క్రీడాకారులతో కలిసి ఆడారు. కార్యక్రమంలో ఎంపీడీవో తాహెర బేగం, జీవదాన్ పాఠశాల ప్రిన్సిపాల్ జోబిష్, నియోజకవర్గంలోని పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో మరో కీలక ఘట్టం ముగిసింది. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో ఇక ప్రచారం జోరందుకోనుంది. అయితే నిజామాబాద్ నగర పాలక సంస్థలో కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు ప్రధాన పార్టీల నాయకులు భారీగా నామినేషన్లు వేశారు. దీంతో ఆయా పార్టీలు రెబల్స్ బెడద లేకుండా చూసుకునేందుకు తీవ్రంగా శ్రమించారు. ముఖ్యనేతలు రంగంలోకి దిగి అభ్యర్థులను బుజ్జగించారు. బరిలో నుంచి తప్పకుంటే భవిష్యత్తులో తప్పకుండా న్యాయం చేస్తామని హామీలు ఇవ్వడంతో చాలా మంది వెనక్కి తగ్గారు.

- అక్షరటుడే, ఇందూరు

ఫలించిన బుజ్జగింపులు..

- ప్రధాన పార్టీల నుంచి భారీ నామినేషన్లు
- అభ్యర్థుల ఇంటికి ముఖ్యనేతలు
- న్యాయం చేస్తామని హామీ
- ఉపసంహరించుకున్న పలువురు రెబల్స్

జిల్లాలో అత్యధికంగా నిజామాబాద్ నగరపాలక సంస్థలో నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 60 డివిజన్లలో 854 మంది నామినేషన్లు వేశారు. వీరిలో కాంగ్రెస్ నుంచి 319, బీజేపీ నుంచి 253, బీఆర్ఎస్ నుంచి 120 మంది ఉన్నారు. దీంతో రెబల్స్ బెడద ఎక్కువగా ఉన్న డివిజన్లపై నేతలు దృష్టి సారించారు. బీ ఫామ్ అందుకున్న వారిని మినహాయించి, మిగిలిన నాయకులను బరి నుంచి తప్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు.

గత మూడు రోజులుగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల ముఖ్య నేతలు రెబల్స్‌తో మంతనాలు జరిపి విత్ డ్రా చేసుకునేలా ఒప్పించారు. కొందరు నేతలు మాత్రం ఉపసంహరణకు ఒప్పుకోకపోగా మంగళవారం చివరి రోజు కావడంతో పార్టీ పెద్దలే రంగంలోకి దిగారు. వారిని బుజ్జగించి పార్టీ పదవులు అప్పగించేందుకు సిద్ధమయ్యారు. దీంతో పలువురు ఉపసంహరణ చేసుకున్నారు. ఒకటి రెండు డివిజన్లు మాత్రం రెబల్స్ బెడద తప్పడం లేదని తెలుస్తోంది.

రెబల్స్ ఇంటికే నేతలు..

నిజామాబాద్ కార్పొరేషన్‌లో బీజేపీ నుంచి ప్రతి డివిజన్‌కు తీవ్ర పోటీ నెలకొన్న విషయం తెలిసిందే. అయితే రెబల్స్ బెడదను తగ్గించేందుకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, నిజామాబాద్ ఇన్‌ఛార్జి ఎన్‌వీఎస్ ప్రభాకర్ రంగంలోకి దిగారు. నగరంలోని పలు డివిజన్లలో పర్యటించి స్వయంగా రెబల్స్ అభ్యర్థుల ఇంటికి చేరుకుని ఉపసంహరించుకునేలా బుజ్జగించారు. ఇందుకుగాను పార్టీలో పదవులు ఇచ్చేందుకు హామీ కూడా ఇచ్చినట్లు సమాచారం.

కాంగ్రెస్‌లోనూ పెద్దల మంతనాలు..

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో ఈసారి కాంగ్రెస్ ఆశావహులు పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. ఒక నిజామాబాద్ నగరపాలక సంస్థలోనే 319 మంది నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో రిబల్స్ బెడద తీవ్రంగానే ఉంది. అయితే టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి రంగంలోకి దిగారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కూడా రెబల్స్ లేకుండా చూడాలంటూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో పలువురు అభ్యర్థులతో జిల్లా అధ్యక్షుడు నగేష్ రెడ్డి మంతనాలు జరిపి, వారిని బుజ్జగించారు. ఉపసంహరణ చేసుకునేలా చూశారు. భవిష్యత్తులో పార్టీలో ఉత్తమ పదవులు ఇచ్చేందుకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. దీంతో పలువురు అభ్యర్థులు శాంతించారు. అయితే ఒకటి రెండు చోట్ల మాత్రం రెబల్స్ ఉన్నట్లు చర్చ కొనసాగుతోంది. అలాగే టీఆర్ఎస్‌లోనూ కొన్ని డివిజన్లలో రెబల్స్ బెడద తప్పలేదు. దీంతో జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా బుజ్జగించి ఉపసంహరించుకునేలా చేశారు.

మార్కెట్‌కు రాగానే పసుపును కాంటా చేయాలి

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ : నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును అఖిల భారత ఐక్య రైతు సంఘం ప్రతినిధులు పరిశీలించారు. రైతులు పసుపు తీసుకురాగానే కాంటా వేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌కు పసుపు పంట రావడం ప్రారంభం అయింది. జనవరి 9న యార్డులో పసుపు క్వింటాల్‌కు రూ.16,800 ధర పలికింది. ఈ విషయం పత్రికల్లో ప్రచురితం కావడంతో మరుసటి రోజు నుంచి రైతులు భారీగా పసుపు తీసుకొచ్చారు. పంట ఎక్కువగా రావడంతో వ్యాపారులు ధర తగ్గించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో అఖిల భారత ఐక్య రైతు సంఘం ప్రతినిధులు మంగళవారం మార్కెట్‌ను పరిశీలించారు.

కాంటాలు వేయక నష్టం

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. ప్రభాకర్, కార్యదర్శి బి. దేవారాం మాట్లాడుతూ.. ఈ నెల 2న గంజికి సుమారుగా తొమ్మిది వేల క్వింటాళ్లు పసుపు వచ్చిందన్నారు. వెంటనే కాంటా వేయకపోవడంతో రైతులు క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. పసుపును బీట్ కాగానే వెంటనే బస్తాలు నింపి కాంటాలు వేయాలని కోరారు. జనవరి 9న రూ.16,777 పలికిన ధర నేడు రూ.9 వేలకు పడిపోయిందన్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. పసుపు రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్. జిల్లా ప్రధాన కార్యదర్శి భాజన్న, బాబన్న, బి కిషన్, పోషన్న, చౌటుపల్లి లింగారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్తగా గన్‌రాజ్

అక్షరటుడే నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్తగా గన్‌రాజ్ నియామకమయ్యారు. ఈ మేరకు పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అభ్యర్థులకు సంబంధించి సమస్యల పరిష్కారానికి వారి సమస్యలను ఎన్నికల కమిషన్‌కు చేరేవేసేందుకు గన్‌రాజ్ సమన్వయకర్తగా ఉండనున్నారు. కాంగ్రెస్‌కమిటీ తరపున అభ్యర్థులకు సంబంధించిన అన్ని విషయాలను చూసుకునేందుకు అధిష్టానం ఆయన నియామకాన్ని చేపట్టింది.

సైబర్ నేరాలను అరికట్టేందుకు చట్టాలను మరింత బలోపేతం చేయాలి

అక్షరటుడే, ఇందూరు: మహిళలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కును కాపాడేందుకు కఠిన చర్యలు అవసరమని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ హెల్త్ స్టేట్ హెడ్ డాక్టర్ కవితా రెడ్డి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు చట్టాలను మరింత బలపరచాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సైబర్ బెదిరింపుల సమస్యపై గాంధీభవన్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో డాక్టర్ కవితా రెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్,

బాలల హక్కుల కార్యకర్త శాంతా సిన్హా, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కవితా రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా మహిళలపై వేధింపులు పెరిగిపోయాయన్నారు. మహిళలపై బెదిరింపులు ప్రజాస్వామ్య విలువలకు తీవ్ర ప్రమాదంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రత, అవగాహన కార్యక్రమాల విస్తరణ, డిజిటల్ ప్లాట్‌ఫాంల బాధ్యత, అలాగే ప్రభుత్వ పాత్రపై ఆమె కీలక సూచనలు చేశారు. సైబర్ బెదిరింపులను ఎదుర్కొనేందుకు సమష్టి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో నిర్ణయించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి: ఎస్పీ

అక్షరటుడే, కామారెడ్డి: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రం పరిసరాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా అభ్యర్థులు, వారి అనుచరులు గుంపులుగా చేరకుండా చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు జరిగితే సహించబోమని హెచ్చరించారు. నామినేషన్ల ఉపసంహరణ నుంచి ఎన్నికలు పూర్తయ్యేవరకు మద్యం పంపిణీ, డబ్బు ప్రలోభాలు, బెదిరింపులు వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. అలాగే, మున్సిపల్ ఎన్నికల్లో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ తెలిపారు. ప్రజలు కూడా ఎన్నికల నిబంధనలను పాటించి శాంతియుతంగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, రూరల్ సీఐ రామన్‌తో పాటు సంబంధిత ఎస్సైలు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

అక్షరటుడే, ఇందూరు: ఇష్టపడి చదివితే జీవితం అంతా సంతోషంగా ఉంటుందని.. ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లా కేంద్రంలోని దుబ్బ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో మంగళవారం 'ప్రేరణ కార్యక్రమం' నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడేందుకు పదో తరగతి మొదటి మెట్టు అని అన్నారు. ఆరంభంలోనే తప్పటడుగు వేస్తే అది భవిష్యత్తులో దెబ్బ తీస్తుందని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక అబద్ధంగా సిద్ధం కావాలన్నారు. గతంతో పోల్చితే ప్రస్తుతం వసతిగృహాల్లో అనేక వసతులు అందుబాటులోకి వచ్చాయని ప్రభుత్వం పేద విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తోడ్పాటు అందిస్తుందన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున చదువుపైనే దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ సూచించారు. చదువు కష్టంగా అనిపించిన ప్రతిసారి తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. పాఠాలను బట్టి పట్టకుండా విషయపరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటే పరీక్షలను సులువుగా రాసే అవకాశం ఉంటుందని వివరించారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ప్రైవేటు స్కూళ్లతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని పేర్కొన్నారు. పదో తరగతిలో 10 గ్రేడ్ పాయింట్స్ సాధించాలని, ఉత్తమ ప్రతిభను చాటిన విద్యార్థులకు పెద్ద స్క్రీన్‌పై టీ-20 వరల్డ్ కప్ లైవ్ మ్యాచ్ చూసేలా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్మావి, బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలోని పదో వార్డులో ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం

అక్షరటుడే, కామారెడ్డి: పట్టణంలోని పదోవార్డులో ప్రజలకు సకాలంలో వైద్యసేవలు అందేలా ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని నీలం కళావతి రమేష్ అన్నారు. వార్డులో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా అభ్యర్థిని నీలం కళావతి రమేష్ వార్డులో మహిళలకు బొట్టుపెట్టి తన మేనిఫెస్టో ప్రతులను ఓటర్లకు అందజేశారు. తాను చేయబోయే పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేపట్టారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని వివరించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా వార్డు కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. ప్రజలు ఆలోచించాలని, ప్రభుత్వంలో భాగస్వామ్యమైన తనకు ఓటువేసి గెలిపించడం ద్వారా అభివృద్ధికి నిధులు వస్తాయని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదోవార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం జోరుగా సాగుతోంది. ఉదయం 8 గంటల నుంచే నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తున్నారు. మంగళవారం నుంచి తాను చేయబోయే పనులకు సంబంధించిన మేనిఫెస్టో కరపత్రాలను కళావతి ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు. ఓటర్లను, ముఖ్యంగా మహిళా ఓటర్లను కలిసి తనకు ఓటువేసి గెలిపించాలని కోరుతున్నారు. తాను చేపట్టే పనులను వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు.

8వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: మఠం పవన్

అక్షరటుడే, ఇందూరు : నగరంలో 8వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని 8వ వార్డు బీజేపీ అభ్యర్థి మఠం పవన్ అన్నారు. ఈ మేరకు నగరంలోని డివిజన్‌లోని కాలనీల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. డివిజన్ సమస్యలను తెలుసుకొని అభివృద్ధి చేసే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలని మఠం పవన్ అన్నారు. నగరంలోని సీతారాం నగర్ కాలనీలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. గతంలో తాను డివిజన్‌లో అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. కాలనీల్లో సమస్యలపై అవగాహన ఉందని వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో 8వ డివిజన్‌లో నగరంలోనే ఉత్తమ డివిజన్‌గా అభివృద్ధి చేసి చూపిస్తానని మఠం పవన్ స్పష్టం చేశారు. 'మన ఇందూరు - మన మేయర్' అనే నినాదంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. డివిజన్‌లో ప్రతి ఇంటికి వెళ్తున్నామని అందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ నీళ్లు తాగేదెట్లా..?

■ నల్లాల్లో కలుషిత నీటి సరఫరా ■ బీర్కూర్ మండల కేంద్రంలో ఘటన
■ రోగాల పాలవుతున్నామని కాలనీవాసుల గగ్గోలు ■ పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

కలుషిత నీటి ద్వారా రోగాలు వ్యాపిస్తాయని తెలిసినప్పటికీ స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్య నిర్వహణపై పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని అధికారులు వద్ద కాలనీవాసులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండాపోయిందని వాపోతున్నారు. బీర్కూర్ మండల కేంద్రంలో కలుషిత నీటి కారణంగా కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. – అక్షరటుడే, బాన్సువాడ

బీర్కూర్ మండల కేంద్రంలోని 6వ, 8వ వార్డుల్లో తాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. నల్లాల ద్వారా వస్తున్న నీళ్లలో పురుగులు వస్తున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో అదేనీటిని వినియోగించుకోవాల్సిన దుస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయినేజీ ప్రక్కనే నల్లానీళ్లు నిలిచి ఉంటుండడంతో తీవ్ర దుర్వాసనతో పాటు దోమల బెడద అధికమవుతోందని తెలిపారు.

కలుషిత నీటితో రోగాలెన్నో..

కలుషిత నీటిని వినియోగించడం వల్ల డయేరియా, టైఫాయిడ్, హెపటైటిస్ఏ, జాండీస్, చర్మ సంబంధిత వ్యాధులు, కడుపునొప్పులు వచ్చే అవకాశాలున్నాయని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు ఇలాంటి పరిస్థితుల్లో త్వరగా అనారోగ్యానికి గురవుతారని వారంటున్నారు.

తరచూ ఆస్పత్రుల పాలు..

కాలనీల్లో సరఫరా అవుతున్న కలుషిత నీటి కారణంగా కాలనీల్లో చిన్నారులు, వృద్ధులు తరచూ ఆస్పత్రుల పాలవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందని పేర్కొంటున్నారు. తక్షణమే అస్తవ్యస్తంగా ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను సరిచేసి, పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ముదిరాజ్ హక్కుల సాధన కోసం ఉద్యమిస్తాం

అక్షరటుడే, ఎల్లారెడ్డి: ముదిరాజ్ కులస్తుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని తెలంగాణ ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ అన్నారు. ఎల్లారెడ్డి మండలం అజామాబాద్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులకు జరుగుతున్న అన్యాయాలపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఉన్న ప్రతినిధులు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2014 నుంచి 2026 వరకు కామారెడ్డి జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాల్లో ముదిరాజ్ జెండాల ఆవిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఐక్యఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. 2025లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 65 మంది సర్పంచులు, 172 మంది ఉపసర్పంచులు, 364 మంది వార్డు సభ్యులు గెలుపొందడం ముదిరాజ్ ఐక్యతకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు యాదయ్య, ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు ప్యాలాల రాములు, జిల్లా యువజన కార్యదర్శి వెల్లుట్ల సంతోష్ కుమార్, మండల యూత్ ఉపాధ్యక్షులు నీల రవి, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బగలాముఖి పీఠం క్యాలెండర్ల ఆవిష్కరణ

అక్షరటుడే, ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి బగలాముఖి పీఠం నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే మదన్ మోహన్ మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఠం జ్యోతిష్యులు క్రాంతి పటేల్ ఎమ్మెల్యేకు రాజశ్యామల అమ్మవారి ప్రసాదం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బగలాముఖి అమ్మవారి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం తరపున సాయమందిస్తామన్నారు. బగలాముఖి పీఠం విశేషాలను ఆసక్తితో విన్నారు. ఉన్నత విద్య నిమిత్తం విదేశాల్లో ఉండి వచ్చినప్పటికీ ఎమ్మెల్యే ఆలయ విశేషాలను ఆసక్తిగా వినడంపై పీఠాధిపతి క్రాంతి పటేల్ హర్షం వ్యక్తం చేశారు.

ఆధునిక వరిసాగుపై రైతులకు అవగాహన

అక్షరటుడే, ఆర్మూర్: మాక్లూర్ మండలం చిన్నపూర్ గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ తడి-పొడి విధానం ద్వారా పంట యాజమాన్యం, నేరుగా వరి విత్తే పద్ధతిని వివరించారు. అలాగే భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం వంటి ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించారు. నూతన సాగు పద్ధతులను అనుసరించడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా కూలీల వ్యయం సుమారు రూ.8 వేల వరకు ఆదా అవుతుందని, సాగు సమయం కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. అలాగే నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని, చీడపీడల నివారణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఆధునిక సాగు విధానాలతో దిగుబడులు పెరిగే అవకాశముందని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్న గంగాధర్, ఉప సర్పంచ్ రమేష్, ఏఏవో ఉమాదేవి, ట్రైనర్ ప్రేమలత, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ రాకేష్, కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు మధు, అన్వేష్, రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానానికి ఆర్థికసాయం

అక్షరటుడే, గాంధారి: మండల కేంద్రంలోని మొకరంపేట హనుమాన్ ఆలయ సమీపంలోని స్థలంలో క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఈ క్రమంలో క్రీడా మైదానం అభివృద్ధి కోసం గత సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసిన ఆకుల కల్పన చంద్రశేఖర్, ఆమె తనయుడు శ్రీహర్ష స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. స్పోర్ట్స్ కమిటీకి రూ.1,16,000లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. యువత క్రీడా మైదానం కోసం చేస్తున్న ప్రయత్నాలను గుర్తించి స్వచ్ఛందంగా సహాయం చేసిన ఆకుల కల్పన చంద్రశేఖర్, శ్రీహర్షలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గత ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆకుల కల్పన చంద్రశేఖర్ మాట్లాడుతూ.. యువత అభివృద్ధి కోసం తమకు తోచినంత సహాయం చేయడం జరిగిందన్నారు. ఇక్కడి నుంచే తమ ప్రస్థానాన్ని ప్రారంభించి, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో క్రీడాకారులు తమ ప్రతిభను చాటాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, యువత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం

అక్షరటుడే: నిజామాబాద్ సిటీ: మోపాల్ మండలం ముదక్‌పల్లి గ్రామానికి చెందిన గొప్పరి మమత 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. మంగళవారం ఆమెకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు '108'కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన సిబ్బంది ఆమెను జీజీహెచ్‌కు తరలించే క్రమంలో మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువై ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి, శిశువును జీజీహెచ్‌కు తరలించినట్లు ఈఎంటీ రాములు, పైలట్ అజయ్ తెలిపారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బందిని కుటుంబసభ్యులు అభినందించారు.

ప్రజల సమస్యల పరిష్కారానికే 'హలో ఆలూర్' కార్యక్రమం

అక్షర టుడే, ఆర్మూర్: ఆలూర్ మండలం కేంద్రంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే లక్ష్యంతో 'హలో ఆలూర్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలూర్ గ్రామ సర్పంచ్ ముక్కెర విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమం ఐదో వారానికి చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలోని ప్రతి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ప్రతివారం ఒక వార్డులో పర్యటించి ప్రజలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాగునీరు, డ్రెయినేజీ, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని వేగంగా పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. 'హలో ఆలూర్' కార్యక్రమం ద్వారా ప్రజలకు పాలనను మరింత దగ్గరగా తీసుకెళ్లడమే లక్ష్యమని, గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని సర్పంచ్ ముక్కెర విజయ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ మోహన్, వార్డు సభ్యులు రంజిత్, ప్రవీణ్, లకపతి, రాము, భోజన్న, సాయిలు, శిరీష, సంజీవ్, అనుప్రియ, భాస్కర్, మౌనిక, సునీల్, నరేష్, రమ్య, అఖిల్, మహేష్, మల్లేష్, పంచాయతీ కార్యదర్శి రాజలింగం, కరాబర్ సంతోష్, వాటర్‌మన్ సాయిలు, ఫీల్డ్ అసిస్టెంట్ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

6వ డివిజన్‌లో మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

అక్షరటుడే నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తనని మళ్లీ గెలిపిస్తే 6వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థిని శివలింగారి ఉమారాణి అన్నారు. ఈ మేరకు మంగళవారం డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థిని శివలింగారి ఉమారాణి డివిజన్‌లోని వినాయక్‌నగర్, తదితర కాలనీల్లో కలియదిరిగారు. తాను ఎప్పటికీ ప్రజల మనిషినేనన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో డివిజన్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. డివిజన్‌కు ఇంకా ఎంతో చేయాల్సి ఉందన్నారు. నగరం రోజురోజుకూ విస్తరిస్తోందన్నారు. ఈ క్రమంలో డివిజన్‌లో శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించాల్సి ఉందన్నారు. తనను గెలిపిస్తే అన్ని కాలనీల్లోనూ అభివృద్ధికి శాయాశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 6వ డివిజన్ ప్రజలు తనను మళ్లీ ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాందేడ్ నుంచి బోధన్‌కు గంజాయి రవాణా.. వ్యక్తి అరెస్ట్

అక్షరటుడే, బోధన్ : గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం బోధన్ ఏసీపీ శ్రీనివాస్ తన కార్యాలయంలో మంగళవారం వివరాలు వెల్లడించారు. పట్టణ శివారులోని రవి గార్డెన్ వద్ద సోమవారం వాహనాల తనిఖీ సందర్భంగా స్కూటీపై అనుమానాస్పదంగా వస్తున్న మహమ్మద్ అఫ్రోస్ అలీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించిన అనంతరం స్కూటీ చెక్ చేయగా.. అతడి వద్ద నుంచి 1,265 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితుడు నాందేడ్ నుంచి బోధన్‌కు గంజాయిని తీసుకువచ్చి పట్టణంలో విక్రయిస్తున్నాడని ఏసీపీ వెల్లడించారు. గంజాయి వినియోగిస్తున్న వారితో పాటు, అఫ్రోస్‌కు గంజాయి సరఫరా చేసిన వారిపైనా కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిందితుడి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, గంజాయి రవాణాకు ఉపయోగించిన స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో టౌన్ సీఐ వెంకటనారాయణ, ఎస్సై భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

అక్షరటుడే, ఎల్లారెడ్డి: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మారటి పోచయ్య (45) మంగళవారం మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మౌలానిఖేడ్ జీపీ మూడో వార్డు సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మారటి పోచయ్య ఇటీవల బైక్‌పై వెళ్తుండగా పందులు అడ్డువచ్చాయి. దీంతో బైక్ అదుపు తప్పి ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయనను చికిత్స నిమిత్తం వెంటనే హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మూడురోజులుగా చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉత్తమ పోలీస్ అధికారికి స్నేహితుల సన్మానం

అక్షరటుడే, గాంధారి: మండల కేంద్రానికి చెందిన ఆకుల శ్రీనివాస్ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ పోలీసు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన స్నేహితుడిని 1998-99 పదోతరగతి స్నేహితులు సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పత్తి సాయిలు, క్యాతం కృష్ణ, జింగురు సురేష్, శ్రీనివాస్, సామల శ్రీనివాస్, తూర్పు సంతోష్, పత్తి లక్ష్మీకాంత్, లైన్ భాస్కర్, సాయిలు, చిట్యాల గంగాధర్, తాటి దినేష్, దేవిసింగ్, రవినాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

కామారెడ్డి కౌన్సిలర్ అభ్యర్థులు ఖరారు

కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థుల వివరాలను బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రకటించాయి. మున్సిపాలిటీలోని 49 వార్డులలో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో అభ్యర్థులను ప్రకటించగా.. బీఆర్ఎస్ పార్టీ నుంచి 6వ వార్డు, బీజేపీ నుంచి 47 వ వార్డులలో అభ్యర్థులను బరిలో నిలపడం లేదు. ఆయా వార్డుల్లో బీజేపీ, బీఆర్ ఎస్‌లు తమ అభ్యర్థులను పోటీలో నిలపకపోవడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది.

– అక్షరటుడే, కామారెడ్డి



కాంగ్రెస్ అభ్యర్థులు వీరే..

1వ వార్డు గడ్డమీది మహేష్, 2వ వార్డు ధరావత్ మోతిలాల్, 3వ వార్డు మసూద్ అలీ, 4వ వార్డు షేక్ జావిద్, 5వ వార్డు తహసీన్ ఉన్నిసా, 6వ వార్డు నిట్టు గంగాధర్, 7వ వార్డు నర్సోల్ల శిరీష, 8వ వార్డు గంప ప్రసాద్, 9వ వార్డు ఉరుదొండ వనిత, 10వ వార్డు నీలం కళావతి, 11వ వార్డు బండారి లావణ్య, 12వ వార్డు ధర్పల్లి రజిత, 13 వ వార్డు కొత్తపల్లి లలిత, 14వ వార్డు రాంశెట్టి హర్షిత, 15వ వార్డు సూరోజు వనిత, 16వ వార్డు చాట గ్రీక్షిత, 17వ వార్డు ఆకుల కృష్ణ, 18వ వార్డు పుట్నాల శ్రీనివాస్, 19వ వార్డు గుడుగుల సవిత, 20వ వార్డు కళ్లెం సావిత్రి, 21వ వార్డు తాటి లావణ్య, 22వ వార్డు ఆఫీసు సుల్తానా, 23వ వార్డు సుల్తానా బేగం, 24వ వార్డు మహమ్మద్ అబ్దుల్, 25వ వార్డు పద్మ, 26వ వార్డు పోదర్ల రాజు, 27వ వార్డు ముదాం ప్రముఖ, 28వ వార్డు మహమ్మద్ జమీరుద్దీన్, 29వ వార్డు మహమ్మద్ అంజాద్, 30వ వార్డు సహిం ఫాతిమా, 31వ వార్డు పాక జ్ఞానేశ్వరి, 32వ వార్డు గ్యార అఖిల, 33వ వార్డు ముప్పారపు ఆనంద్, 34వ వార్డు మమత, 35వ వార్డు నిట్టు వినోద, 36వ వార్డు పంపరి శ్రీనివాస్, 37వ వార్డు నిట్టు కృష్ణ మోహన్ రావు, 38వ వార్డు రంగ మాధవి, 39వ వార్డు జూలూరి సుధాకర్, 40వ వార్డు కైరిక సుభాషిని, 41వ వార్డు కాళ్ల రాజమణి, 42వ వార్డు కుబ్ర ఫాతిమా, 43వ వార్డు సోమన్న గారి రాజు, 44వ వార్డు పార్శి సరిత, 45వ వార్డు ఆకుల అభిమన్యు, 46వ వార్డు కోయల్కార్ కన్నయ్య, 47వ వార్డు మెట్టు స్నేహ, 48వ వార్డు ఫెరోస్ సుల్తానా, 49వ వార్డు మహమ్మద్ ఇసాక్ షేరు ఉన్నారు.

బీజేపీ అభ్యర్థులు

1వ వార్డు ఉప్పు లక్ష్మీపతి, 2వ వార్డు రాథోడ్ నరేష్, 3వ వార్డు యాదమ్మ, 4వ వార్డు చిక్కులపల్లి శ్రీనివాస్, 5వ వార్డు పిల్లి స్నేహ శివ, 6వ వార్డు ముల్క శ్రీనివాస్, 7వ వార్డు తన్నీరు రమాదేవి, 8వ వార్డు ఏనుగు శ్రీధర్ రెడ్డి, 9వ వార్డు బండారి నరేందర్ రెడ్డి, 10వ వార్డు కాసర్ల మాధవి, 11వ వార్డు కాసర్ల రాణి, 12వ వార్డు చిన్నోళ్ల సుధారాణి, 13వ వార్డు ఎడ్ల జయమ్మ, 14వ వార్డు భట్టు స్రవంతి, 15వ వార్డు మాడుగుల జమున, 16వ వార్డు యాదారం ప్రియాంక, 17వ వార్డు అవధూత నరేందర్, 18వ వార్డు షేక్ వసీం, 19వ వార్డు భాను ప్రకాష్, 20వ వార్డు కళ్లెం ప్రేమలత, 21వ వార్డు ధనలక్ష్మి, 22వ వార్డు విశ్వశాంతి శరత్, 23వ వార్డు నార్సింగ్ అర్చన, 24వ వార్డు చిరంజీవి రాజు, 25వ వార్డు దాకి అరవింద్, 26వ వార్డు మోచి మధు, 27వ వార్డు ముదాం సౌమ్య, 28వ వార్డు పాక సందీప్, 29వ వార్డు కన్నెబోయిన అశోక్, 30వ వార్డు మంత్రి పుష్పలత, 31వ వార్డు దువాల చంద్రశేఖర్, 32వ వార్డు చల్ల అశోక్, 33వ వార్డు కుంట లక్ష్మారెడ్డి, 34వ వార్డు ఆకుల సుజిత, 35వ వార్డు భోజన్నగారి వినోద, 36వ వార్డు కైరా రాహుల్ గౌడ్, 37వ వార్డు అల్వాల కృష్ణప్రసాద్, 38వ వార్డు నంది సవిత, 39వ వార్డు మోటూరి శ్రీకాంత్, 40వ వార్డు చంద్రిక, 41వ వార్డు నామాల లక్ష్మీ, 42వ వార్డు పెద్దబోయిన శ్వేత, 43వ వార్డు తోట వంశీకృష్ణ, 44వ వార్డు ప్రీతి, 45వ వార్డు కంది బాలమణి, 46వ వార్డు గజ్జిన్ కర్ రాజ్ కుమార్, 48వ వార్డు పొలాస శ్రుతి, 49వ వార్డు తాటి పాముల సందీప్.

బీఆర్ఎస్ అభ్యర్థులు ..

1వ వార్డు మేడిపల్లి చిన్న నర్సయ్య, 2వ వార్డు రాథోడ్ మహిపాల్, 3వ వార్డు నీరడి సందీప్, 4వ వార్డు షేక్ ముఖీద్, 5వ వార్డు తురు మంజుల, 7వ వార్డు ఫరీన్ ఖాతూన్, 8వ వార్డు చీటి పాండు రంగారావు, 9వ వార్డు నిట్టు రఘుపతి, 10వ వార్డు పెద్దోళ్ల జ్యోతి, 11వ వార్డు మంచాల అనిత, 12వ వార్డు కాసర్ల గోదావరి, 13వ వార్డు కోటపల్లి గంగమణి, 14వ వార్డు మాసుల అంజలి, 15వ వార్డు పడాల పద్మ, 16వ వార్డు గుంజ జ్యోతి, 17వ వార్డు లోలం శ్రీ నివాస్, 18వ వార్డు మీర్జా హఫీజ్ బేగ్, 19వ వార్డు నాతిపల్లి మల్లేష్ యాదవ్, 20వ వార్డు ఆంధ్రాసి సుజాత, 21వ వార్డు జువ్వాజి శిల్పా శ్రీ, 22వ వార్డు హుమెరా ఖాతూన్, 23వ వార్డు ముస్కాన్, 24వ వార్డు సిరిసిల్ల భారతి, 25వ వార్డు అధికం రమేష్ గౌడ్, 26వ వార్డు సంగి మోహన్, 27వ వార్డు గోపు బాలమణి, 28వ వార్డు మామిండ్ల లక్ష్మీ, 29వ వార్డు మహమ్మద్ నజీరోద్దీన్, 30వ వార్డు ఖైసర్ బేగం, 31వ వార్డు సయ్యద్ ఎజాజ్ హుసేన్, 32వ వార్డు గాజుల కుమార్, 33వ వార్డు కుంబాల రవి, 34వ వార్డు నిట్టు గీతారాణి, 35వ వార్డు పోలీస్ సంపూర్ణ బాయి, 36వ వార్డు గైని రాణి, 37వ వార్డు అర్కల ప్రభాకర్, 38వ వార్డు సమీమ్ షేక్, 39వ వార్డు పాత హన్మాండ్లు, 40వ వార్డు వంగా లత, 41వ వార్డు రాపల్లి నవ్య, 42వ వార్డు షేక్ పర్వీన్ బేగం, 43వ వార్డు పుల్లూరు సతీష్, 44వ వార్డు పిట్ల వేణుగోపాల్, 45వ వార్డు కాల లక్ష్మీ, 46వ వార్డు గెరిగంటి లక్ష్మీనా రాయణ, 47వ వార్డు గెరిగంటి స్వప్న, 48వ వార్డు నాజియా బేగం, 49వ వార్డు పుల్లూరు జ్యోతి.

నిజామాబాద్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితా విడుదల

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి కాంగ్రెస్ అభ్యర్థుల తుది జాబితా విడుదలైంది. మొత్తంగా 60 డివిజన్లు ఉండగా.. సోమవారం 53 మంది అభ్యర్థులను పార్టీ ప్రకటించిం ది. తాజాగా మంగళవారం మిగిలిన ఏడు డివిజన్ల అభ్యర్థుల వివరాలను వెల్లడించింది. మున్సిపల్ కార్పొరేషన్‌పై జెండా ఎగురవేసేందుకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరించింది. ఈ సందర్భంగా గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలనే ఉద్దేశంతో సర్వేలు నిర్వహించింది. సర్వేలో వచ్చిన ఫలితాల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం 53 మందితో మొదట లిస్టును విడుదల చేసింది. మరో ఏడుగురి అభ్యర్థి త్వాన్ని పెండింగ్‌లో పెట్టింది. తాజాగా.. వారి పేర్లను కూడా ప్రకటించింది. తొమ్మిదో డివిజన్ వార్డు కెతావత్ సురేఖ, 21వ డివిజన్ పంచరెడ్డి లలిత, 39వ డివిజన్ చక్రె శోభ, 43వ డివిజన్ ఎర్రం గంగాధర్, 46వ డివిజన్ అయూబ్, 47వ డివిజన్ పాంగ్ర మనోహర్, 52వ డివిజన్ మహమ్మద్ అలీముద్దీన్.

భీమ్‌గల్ బల్దియా బీజేపీ అభ్యర్థులు వీరే..

అక్షరటుడే, భీమ్‌గల్ : భీమ్‌గల్ మున్సిపాలిటీ లో పోటీచేసే బీజేపీ అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్టానం మంగళవారం విడుదల చేసింది. సర్వే ప్రకారమే జాబితాను విడుదల చేసిన ట్లు తెలిపింది. అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలలో భీమ్‌గల్ ఒకటి. ఈ మున్సిపాలిటీపై పాగా వేసేందుకు అన్ని పార్టీలు పోరాడుతున్నాయి. ఈ క్రమంలో ఎలాగైనా భీమ్‌గల్ మున్సిపాలిటీని కైవసం చేసుకోవడానికి బీజేపీ పావులు కదుపుతోంది. ఈ సందర్భంగా గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చేందుకు సర్వే నిర్వహించిన అనంతరం అభ్యర్థులకు బీజేపీ అధిష్టానం బీఫాంను విడుదల చేసింది. ఒకటో వార్డు కె.లక్ష్మీ నర్సయ్య, 2వ వార్డు పి.సు రేఖ, 3వ వార్డు చిన్ని నర్సయ్య, 4వ వార్డు పి రాజమణి, 5వ వార్డు గోదావరి, 6వ వార్డు గంగమణి, 7వ వార్డు గోపు సంజయ్, 8వ వార్డు ఎం.గంగాధర్, 9వ వార్డు రాగి రఘు, 10వ వార్డు సీహెచ్ కావ్య, 11వ వార్డు నర్సయ్య, 12వ వార్డు నాగలక్ష్మి.

నిజామాబాద్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ నుంచి..

అక్షరటుడే,ఇందూరు : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీఆర్ ఎస్ తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితా విడుదలైంది. ఈ మేరకు అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అభ్యర్థులను ప్రకటించి వారికి బీఫాంలను అందజేశారు. అర్బన్‌లో మున్సిపల్ కార్పొరేషన్‌పై గులాబీ జెండా ఎగరాలనే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకెళ్తుంది. పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయాలని అభ్యర్థులకు అధిష్టానం సూచనలిచ్చింది. ఈ మేరకు తిరిగి కార్పొరేషన్‌పై పట్టు సా ధించాలని చూస్తోంది. ఈ మేరకు పక్కా సర్వే చేసి అభ్యర్థులను ఎంపిక చేసింది. 6వ డివిజన్ శివలింగారి ఉమారాణి, 7వ డివిజన్ బగ్గలి అజయ్, 8వ డివిజన్ దండు చంద్ర శేఖర్, 9వ డివిజన్ దిలోద్ సోనీ, 10వ డివిజన్ మక్కల గోపాల్, 11వ డివిజన్ అర్షియా ఫిర్దౌస్, 12వ డివిజన్ తాజ్ ఖానం, 14వ డివిజన్ మహ్మద్ మజూరుద్దీన్, 15వ డివిజన్ గౌసియా బేగం, 16వ డివిజన్ జింక తారా, 17వ డివిజన్ కాంబ్లే అశ్విని, 19వ డివిజన్ యమగంటి నరేష్ గౌడ్, 20వ డివిజన్ పెంచల శ్రీలత, 21వ డివిజన్ డాక్టర్ దండు రుషిత, 22వ డివిజన్ మాకు విజయ లక్ష్మి, 23వ డివిజన్ కొత్త హరిత, 24వ డివిజన్ గుడ్డేటి భవాని, 25వ డివిజన్ చింతకా యల రాజేష్ (రాజు), 26వ డివిజన్ సిర్ప రాజు, 27వ డివిజన్ చెన్న సుధ, 28వ డివిజన్ రంగు సీతారాం, 29వ డివిజన్ ముస్కాన్ ఖానం, 30వ డివిజన్ మహ్మద్ హఫీజ్, 31వ డివిజన్ యాస్మిన్ బేగం, 32వ డివిజన్ అస్మా బేగం, 33వ డివిజన్ నుస్రత్ సుల్తానా, 34వ డివిజన్ నీతా రాథోడ్, 35వ డివిజన్ తాటికొండ నరేష్, 36వ డివిజన్ దువ్వా వనజ, 37వ ప్యాట విజయ లక్ష్మి, 38వ డివిజన్ ఎం.రాజేష్, 39వ డివిజన్ చుక్క ప్రశాంతి, 40వ డివిజన్ తర్ల కీర్తి కుమార్, 41వ డివిజన్ ఆఫ్రీన్ బేగం, 42వ డివిజన్ దండేమోని మంజుల, 43వ డివిజన్ మామిడిపల్లి వెంటక రమణ(బుజ్జి), 44వ డివిజన్ నీలగిరి రాజేష్ (రాజు), 45వ డివిజన్ తోట మౌనిక, 46వ డివిజన్ మహమ్మద్ నయాబ్ పాషా, 47వ డివిజన్ ఉల్లెంగ భూపతి, 48వ డివిజన్ సర్గు సాయి చరణ్ (సన్నీ), 49వ డివిజన్ జమాల్‌పూర్ జమున, 50వ డివిజన్ రంగు అపర్ణ సీతారాం, 51వ డివిజన్ కొత్తపేట పద్మ, 52వ డివిజన్ షేక్ ఏవ్స్, ఖాజా మొహినుద్దీన్, 53వ డివిజన్ ఉజ్మా సిద్ధిఖీ, 54వ డివిజన్ సుల్తానా ఫహ్రీన్, 55వ డివిజన్ ఎండీ ఇంతియాజ్ అలీ ఖాన్ తల్హా, 56వ డివిజన్ షహీన్ సుల్తానా, 57వ డివిజన్ రేష్మా బేగం, 58వ డివిజన్ షేక్ సమీఉద్దీన్, 60వ డివిజన్ అస్రా బాను.

'ఎల్లారెడ్డి' బరిలో నిలిచింది వీరే..

అక్షరటుడే, ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డిలో పురపోరు రసవత్తరం గా సాగనుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు బీఎస్పీ, స్వతంత్ర అభ్యర్థులు పోటీ పడు తున్నారు. పట్టణంలో 12 వార్డులు ఉన్నాయి. కాంగ్రెస్ , బీఆర్ఎస్ నుంచి చాలా మంది టికెట్ ఆశించారు. ఆ రెండు పార్టీల నుంచి 58 మంది నామినేషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో మంగళవారం నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు కావడంతో పార్టీ నాయకులు టికెట్లు ఖరారు చేశారు. బీ ఫాంలు పంపిణీ చేశారు. అంతేగాకుండా టికెట్ దక్కని వారిని బుజ్జగించి నామినేషన్ ఉపసంహరించుకునేలా చేశారు. దీంతో పలువురు తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత పట్టణంలో మొత్తం 45 మంది బరిలో ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి 12 మంది చొప్పున 36 మంది, ఏడుగురు స్వతంత్రులు, ఇద్దరూ బీఎస్పీ తరపున బరిలో నిలిచారు. కాంగ్రెస్ తరపున.. ఒకటో వార్డులో తమ్మల గాయత్రి, 2 వార్డులో మంచిర్యాల మహేశ్వరి, 3వ వార్డులో కౌసర్ ఉన్నిసా, 4వా వార్డులో దుంపల మంజుల, 5వ వార్డులో అట్కరి చంద్రయ్య, 6వ వార్డులో సయ్యద్ గఫర్, 7వ వార్డులో మత్తమాల భాగ్యవతి, 8 నునుగొండ శ్రీనివాస్, 9 గాదే తిరుపతి, 10వ వార్డులో పద్మ శ్రీకాంత్, 11వ వార్డులో స్వప్న, 12వ వార్డులో ఎరుకల దశరథం పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి.. 1వ వార్డులో అల్లం ప్రసీల, 2వ వార్డులో మంగలి పద్మ, 3వ వార్డులో జీనత్ సుల్తానా, 4వ వార్డులో ముస్త్యాల సుజాత, 5వ వార్డులో చర్ల దేవయ్య, 6వ వార్డులో బ్యాగరి మహేందర్, 7వ వార్డులో మంగలి కావ్య, 8వ వార్డులో మధురి అజయ్, 9 మొహమ్మద్ నయీమ్, 10వ వార్డులో మమ్మద్ యూనిస్, 11 రామగల లక్ష్మి, 12వ వార్డులో ఎరుకల సాయిలు బరిలో నిలిచారు. బీజేపీ నుంచి.. 1వ వార్డు అల్లం స్వరూప, 2 మాధురి, 3వ వార్డులో విజయ, 4వ వార్డులో గోదావరి, 5 సాయిబాబా, 6 దేవేందర్, 7వ వార్డులో శిరీష, 8వ వార్డులో శంకర్, 9 సుజాత, 10వ వార్డులో రాజేష్, 11వ వార్డులో లక్ష్మి, 12వ వార్డులో కేతావత్ రవి పోటీ చేస్తున్నారు. 8వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా సిద్ధి శ్రీధర్ గుప్తా బరిలో ఉన్నారు. పలువురు స్వతంత్ర, బీఎస్పీ అభ్యర్థులు సైతం పోటీలో నిలిచారు. దీంతో ఎవరు గెలుస్తారనే ఉత్కంఠ నెలకొంది.

గెలుపు గుర్రాలకే బీఫాంలు అందించాం..

అక్షరటుడే, బోధన్ : మున్సిపాలిటీలో గెలుపు గుర్రాలకే బీఫాంలు ఇచ్చా మని మాజీ ఎమ్మెల్యే షకీల్ అన్నారు. ఈ మేరకు బోధన్ పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న నాయకులకు గౌరవం ఇవ్వని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రజలకు ఏం గౌరవం ఇస్తారని మాజీ ఎమ్మెల్యే షకీల్ ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడే సుదర్శన్ రెడ్డికి ప్రజలపై ప్రేమ వస్తుందని నియోజకవర్గ ప్రజలపై ప్రేమ ఉంటే నియోజకవ ర్గాన్ని అభివృద్ధి చేసి చూపాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా బోధన్ నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకురాలేదని షకీల్ అన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బోధన్ ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్తారన్నారు. మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆయేషా ఫాతిమా, పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. 1వ వార్డు సనా తబస్సుమ్, 2వ వార్డు ముజీబ్, 3వ వార్డు ఫాతిమా బేగం, 4వ వార్డు నసీర్ బేగం, 5వ వార్డు, అబిద్ పాషా, 6వ వార్డు షేక్ జాకీర్, 7వ వార్డు రజియా బేగం, 8వ వార్డు షంసున్నిసా బేగం, 9వ వార్డు ఎండీ గౌడ్, 10వ వార్డు కె.చైతన్య, 11వ వార్డు షహిస్తా ప్రవీణ్, 12వ వార్డు ఎంఈ రహీముద్దీన్, 13వ వార్డు కనక రాజు, 14వ వార్డు తహీన్ సుల్తానా, 15వ వార్డు గుమ్ముల అశోక్ రెడ్డి, 16వ వార్డు ఎం హరి శంకర్, 17వ వార్డు తాహెర్, 18వ వార్డు మహమ్మద్ హుస్సేన్, 19వ వార్డు అఫ్రీన్ బేగం, 20వ వార్డు తబస్సుమ్ ఖనూం, 21వ వార్డు ముబిన్ అహ్మద్, 22వ వార్డు ఇంతియాజ్ హుస్సేన్ , 23వ వార్డు ప్రభావతి, 24వ వార్డు లక్ష్మి, 25వ వార్డు కృష్ణ, 26వ వార్డు శ్రీనివాస్ రెడ్డి, 27వ వార్డు అబ్దుల్లా అహ్మద్, 28వ వార్డు షహనాజ్ సిమ్రన్ , 29వ వార్డు ఆస్రా తుమ్రియా సుల్తానా, 30వ వార్డు సందీప్, 31వ వార్డు శ్రీలత, 32వ వార్డు వడ్ల త్రివేణి, 33వ వార్డు బింగి నాగమణి, 34వ వార్డు ముషీర్ బాబా, 35వ వార్డు సంధ్యరాణి, 36వ వార్డు మెహనాజ్, 37వ వార్డు గంగుల దేవిదాస్, 38వ వార్డు ఫర్జానా బేగం.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

అక్షరటుడే, నిజామాబాద్ సిటీ: కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈగ చిన్నోళ్ల సాయిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధ న్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈగ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 250 మంది వరకు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ నాయకులు ఈగ చిన్నోళ్ల సాయి రెడ్డితో పాటు సుమారు 250 మంది కార్యక ర్తలకు బాజిరెడ్డి గోవర్ధన్ బీఆర్ఎస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీలోకి ఆహ్వానించిన బాజిరెడ్డి గోవర్ధన్‌కు, ఈగ సంజీవరెడ్డికి బీఆర్ఎస్ అధినాయ కత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తమకు ఇచ్చిన బాధ్యతను నెరవేస్తామ ని హామీ ఇచ్చారు.

బాన్సువాడలో పోటీలో నిలిచింది వీరే..

అక్షరటుడే, బాన్సువాడ: బాన్సువాడ మున్సిపా లిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థులు ఖరారయ్యా రు. ఈ మేరకు అభ్యర్థులందరికి ఆయా పార్టీలు బీఫాంలను అందజేశారు. దీంతో అభ్యర్థులు బుధవారం నుంచి ప్రచారంలోకి దిగనున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే..

1వ వార్డు కాసోజి లావణ్య,2వ వార్డు జంగం రాజశేఖర్, 3వ వార్డు అబ్దుల్ హకీమ్, 4వ వార్డు గైక్వాడ్ రుక్మిణి, 5వ వార్డు విజయ కాసులవార్, 6వ వార్డు హీనా ఫాతిమా, 7వ వార్డు జి.సరిత, 8వ వార్డు శ్యామల దొనకంటి, 9వ వార్డు డంగారి అర్చన, 10వ వార్డు జగన్నాథం నగేష్, 11వ వార్డు గడుముల లింగమేశ్వర్, 12వ వార్డు చం ద్రశేఖర్ రెడ్డి, 13వ వార్డు అబ్దుల్ ఖాలెక్, 14వ వార్డు నార్ల వసంత, 15వ వార్డు వాంకార్ రమేష్, 16వ వార్డు బిట్ల సురేందర్, 17వ వార్డు షబానా పర్వీన్, 18వ వార్డు రేష్మ బేగం, 19వ వార్డు షేక్ అజీమ్.

బీఆర్ఎస్ అభ్యర్థులు..

1వ వార్డు నస్రిన్ బేగం, 2వ వార్డు షేక్ జుబేర్, 3వ వార్డు సయ్యద్ ఉబేద్, 4వ వార్డు గంగారాం, 5వ వార్డు అందె సుప్రియ, 6వ వార్డు అంజుం బేగం, 7వ వార్డు అనురాధ, 8వ వార్డు దొనకంటి సుకన్య, 9వ వార్డు లక్ష్మీస్వరూప, 10వ వార్డు జగన్నాథం శ్రీనివాస్, 11వ వార్డు మట్ట రమేష్, 12వ వార్డు మోచి గణేష్, 13వ వార్డు మోటిక శ్రీనివాస్, 14వ వార్డు తబస్సుమ్ సుల్తానా, 15వ వార్డు షేక్ అక్బర్, 16వ వార్డు సీమల శ్రీనివాస్, 17వ వార్డు పర్వీన్ బేగం, 18వ వార్డు ఫాతిమా జబిన్, 19వ వార్డు ఎండీ మక్బూల్.

బీజేపీ అభ్యర్థులు..

1వ వార్డు గుడుగుట్ల ఐశ్వర్య, 2వ వార్డు పద్మ నరేష్, 5వ వార్డు ముత్యాల హేమలత, 6వ వార్డు శ్రీరామ్ తుల్సవ్వ, 7వ వార్డు శామల మానస, 8వ వార్డు సింగరాయపల్లి లక్ష్మి, 9వ వార్డు పాశం ఆమని, 10వ వార్డు రూప్ సింగ్, 11వ వార్డు చీకట్ల సాయిలు, 12వ వార్డు శంకర్ గౌడ్, 13వ వార్డు టీ.చంద్రశేఖర్, 14వ వార్డు తాడ్కోల్ కవిత, 15వ వార్డు గుడుగుట్ల సారిక, 16వ వార్డు గజ్జల మహేష్, 17వ వార్డు దాసరి మమత, 18వ వార్డు కాజల్ కౌర్, 19వ వార్డు బి.మహేష్.